


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 12 డిసెంబర్ 2025   4 పేజీలు






# నిజామాబాద్‌లో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్



## - పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. వణికించే చలిని సైతం లెక్క చేయకుండా ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 19.80 శాతం పోలింగ్ నమోదయ్యింది. 11 గంటల సమయానికి 50.73 శాతం ఓటింగ్ పూర్తయ్యిందని అధికారులు ప్రకటించారు. కాగా, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఎడపల్లి మండలం జానకంపేట, ఎం.ఎస్.సీ ఫారంలలో, బోధన్ మండలం పెగడాపల్లిలోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, (మిగతా 2లో)








## ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత

# గ్రామ పంచాయితీ ఎన్నికలు

## - జిల్లాలో 79.40 శాతం పోలింగ్

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని 2 వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గురువారం మొదటి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియ ను పరిశీలించిన అనంతరం పలు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 మొదటి విడతలో కామారెడ్డి జిల్లా లోని 10 మండలాలైన బిక్నూర్, బీబీపేట్, దోమకొండ, కామా రెడ్డి , మాచారెడ్డి, పాల్వంచ, రాజంపేట, రామారెడ్డి, సదాశివనగర్, తాడ్వా యి మండలాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ ప్రశాం తంగా (మిగతా 2లో)





## ఎన్నికలను బహిష్కరించిన

# కిందితండా వాసులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి,**

ప్రత్యేక గ్రామ పంచాయతీగా తమ తండాను ఏర్పాటు చేస్తేనే ఓట్లు వేస్తామని పేర్కొం టూ ఓ తండా వాసులు పంచాయతీ ఎన్నికలను బహిష్కరించిన ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ తండా పంచాయతీ పరిధిలోని కింది తండాలో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న కామారెడ్డి ఆర్డీవో వీణ తండాకు వెళ్లి తండావాసులతో మాట్లాడినప్పటికీ వారు కింది తండాను ప్రత్యేక గ్రామ పంచాయ తీగా ఏర్పాటు చేస్తేనే ఓట్లు వేస్తామని భీష్మించుకు కూర్చున్నారు.పంచాయతీ ఎన్నికలు రెండు తండాల మధ్య పంచాయితీని పెట్టాయి. ఓటర్లు ఎక్కువ ఉన్న తండావాసులు తమకు అవకాశం దక్కకుండా చేస్తున్నారని ఆరోపిస్తూ మరో తండా వాసులు ఎన్నిక లను బహిష్కరించారు. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం గోకుల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో మీది తండా, కింది తండాలున్నాయి. మీది తండాలో 350 ఓట్లు, ఐదు వార్డులు ఉండగా.. కింది తండాలో 250 మంది ఓట్లు, మూడు వార్డులు ఉన్నాయి. 2019లో ఈ గ్రామ పంచాయతీకి మొదటిసారి ఎన్నికలు జరిగాయి. అప్పట్లో మీది తండావాసులు తమ గ్రామానికి చెందిన వ్యక్తిని సర్పంచ్‌గా ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. జనాభా ఎక్కువగా ఉండడంతో ఈసారి కూడా ఆ తండావారే సర్పంచ్ ను వేలం పాట (మిగతా 2లో)



# నిజామాబాద్‌లో ప్రశాంతంగా మొదటి విడత పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో బోధన్, చందూర్, కోటగిరి, మోస్రా, పోతంగల్, రెంజల్, రుద్రూర్, సాలూర, వర్ని, ఎడపల్లి, నవీపేట మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మొదటి విడతలో మొత్తం 184 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 29 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 155 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1642 వార్డు స్థానాలకు గాను 07 స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. మరో 575 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1060 వార్డు స్థానాలకు తొలి దశలో ఎన్నికలు జరిగాయి. 11 మండలాల పరిధిలో 1440 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొదటి రెండు గంటల వరకు ఒక మోస్తరుగా సాగిన ఓటింగ్, అనంతరం వేగం పుంజుకుంది. ఉదయం 11 గంటల సమయానికే 50 శాతానికి పైగా ఓటింగ్ నమోదయ్యింది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం సత్ఫలితాలు ఇచ్చింది. ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ ప్రతి నివాస ప్రాంతంలో వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. 71 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, 31 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, 40 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. పోతంగల్, కోటగిరి, రుద్రూర్ మండలం సులేమాన్ నగర్, వర్ని మండలం సత్యనారాయణపురం, చందూర్, మోస్రా, బోధన్ మండలం అమ్దాపూర్, ఎడపల్లి తదితర చోట్ల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు డీసీపీ బస్వారెడ్డి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

## -సర్పంచ్ అభ్యర్థి అనసూయ



**సూర్య బాన్సువాడ రూరల్**

బాన్సువాడ మండలం తిరుమలాపూర్ గ్రామపంచా యతీలో ఎన్నికల జోరు మొదలైంది. స్థానిక రాజకీయ వాతావరణంలో ఊపు పెరిగిన వేళ, పలుపార్టీలు అధికారికంగా మద్దతు ప్రకటిస్తూ తమ అభ్యర్థులను గట్టిగా గెలిపించేందుకు కసరత్తులు ముమ్మరం చేశాయి.ఈ నేపథ్యంలో సర్పంచ్ పదవికి బరిలో దిగిన అనసూయ గోపాల్ రెడ్డి గ్రామంలో ప్రత్యేక ఆదరణ సంతరించుకుం టున్నారు. అనసూయ కుటుంబం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి సన్నిహితంగా ఉండటం, గ్రామంలో వారికి ఉన్న నిబద్ధత, సేవా భావం,ఇవన్నీ ఓటర్లలో సానుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఆమె కుమారుడు మలా రెడ్డి గ్రామంలో ప్రజలతో గాఢమైన అనుబంధం కలిగిన యువకుడిగా గుర్తింపు పొంద డం, కుటుంబానికి మరింత బలం చేకూర్చుతోంది .రోజురోజుకు వేడెక్కుతున్న ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడే ప్రయత్నం చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అనసూయ విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి ఇంటిలో సమస్యలు తెలుసు కుంటూ వాటి పరిష్కా రానికి స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. తిరుమలాపూర్ అభివృద్ధి కార్యక్రమాల్లో ఇప్పటికే నిలిచిన ముద్ర, గ్రామస్తుల మీదవారి కుటుంబం చూపిన పరిరక్షణ ఇవన్నీ ఆమెకు అదనపు బలం అందిస్తున్నాయి."పోచారం ఆశీస్సులతో తిరుమలాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం" అని అనసూయ చెబుతున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, సానిటేషన్, పేదల సంక్షేమం, ప్రతి అంశంలో సమగ్ర మార్పులు తీసుకు రావాలని ఆమె సంకల్పం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృష్టి, ప్రజలతో అంకిత భావం, కుటుం బానికి ఉన్న విశ్వస నీయత, ఈ ఎన్నికల్లో తిరుమలా పూర్ సర్పంచ్ స్థానాన్ని అనసూయ వైపు మళ్లించే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు

## - పర్యవేక్షణ జరిపిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా కొనసాగింది. ఓటింగ్ నిర్వహించిన మీదట సంబంధిత పోలింగ్ కేంద్రాలలోనే కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపు జరిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. అత్యధిక ఓటర్లు కలిగిన నవీపేట గ్రామ పంచాయతీకి సంబంధించి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో



నిర్వహించిన కౌంటింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం కౌంటింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు ప్రణాళికతో పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఫలితంగా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాఫీగా జరిగింది. అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో ఆయా టేబుళ్ల వారీగా కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు జరిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలను విధిగా పాటిస్తూ, వెంటదివెంట ఓట్ల లెక్కింపు జరుపుతూ ఫలితాలు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఇతరులెవరిని అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ



పాసులు జారీ చేసినప్పటికీ, వారిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ట్రాన్స్కో అధికారులు చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని తెలిపారు.జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగింది. మొత్తం ఓటర్లు242913,పురుషులు 115535,స్రీలు.127375 ఇతరులు 3 ఇందులోఓటు హక్కు వినియోగించుకున్నఓటర్లు మొత్తం 192870 పురుషులు. 88,642. స్రీలు104228 మొత్తం79.40 %పురుషులు. 76 72 %స్రీలు 81.83 % నమోదైనట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ తెలిపారు.

# ఎన్నికలను బహిష్కరించిన కిందితండా వాసులు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఎన్నుకోవాలని చూస్తున్నారని కింది తండావాసులు ఆరోపిస్తున్నారు. తమ తండా లో ఓటర్లు తక్కువగా ఉండడంతో పట్టించుకోవడం లేదని, వేలంలో కూడా అవకాశం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఇందులో భాగంగా కింది తండా నుంచి వార్డు స్థానాలకు నామినేషన్ వేసిన ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. కాగా సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన ఇద్దరు మాత్రం బరిలోనే ఉన్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా మీది తండా నుంచి ఒకరు, కింది తండా నుంచి ఇద్దరు పోటీలో ఉన్నారు.

# ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య ఇందూర్**



రబీ సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఎడపల్లి మండలం జానకంపేటలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గిడ్డంగిలో రికార్డులలో పేర్కొన్న విధంగా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఎరువుల విక్రయాలను ఈ-పాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. స్టాక్ కొంత మిగిలి ఉన్నప్పుడే ఇండెంట్ సమర్పించి, ఎరువులను గోడౌన్ కు తెప్పించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కాగా, ఎరువుల నిల్వలతో కూడిన వివరాలను స్టాక్ బోర్డు పై తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

# చెదురు మదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మండలంలోని చుట్టూ గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది... షాద్దీపూర్ బర్గుల్ కొంత ఉత్కంఠ రేపిన , ఉగ్రవాయి,చిన్న మల్లారెడ్డి ,లింగాయ్ పల్లి పలు గ్రామాల్లో ఉదయం నుండే అందరూ క్యూ లైన్ లో నిలబడి తొందరగా ఓటు వేసి వెళ్లాలని సుమారు 11 గంటల వరకు 60% పూర్తి కావడం జరిగింది, తర్వాత రెండు గంటల్లో సుమారు 80 శాతం పూర్తిగా వినియోగించుకున్నారు, మిగిలి ఉన్న ఓటర్లు ఒంటిగంట వరకు గేటు లోపలికి వెళ్లి క్యూ లైన్ లో ఉండి తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాల్లో కొంత ఉత్కంఠ రేపిన ఎట్టకేలకు చిట్టచివరికి ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసింది.



# మదర్ థెరిసా, వెంకటేశ్వర హై స్కూల్ ల లో అలరించిన ప్లానిటోరియం ప్రదర్శన

**సూర్య బాల్కొండ**



మదర్ థెరిసా హై స్కూల్,వెంకటేశ్వర హై స్కూల్ ల లో ఆకర్షణీయమైన ప్లానిటోరియం ప్రదర్శనను రోబో చాంప్ మరియు సిస్టం ఎడ్యుకేషన్ అకాడమీ వారి ఆధ్వర్యంలో మా పాఠశాల ప్రాంగణం లో నిర్వహించ డం జరిగింది, ఇది విశ్వంలోని అద్భుతాల ద్వారా విశ్వ ప్రయాణంలో విద్యార్థులను తీసుకువెళ్ళింది, పాఠశాలలో జరిగిన ఈ షో లో వివిధ తరగతుల విద్యార్థులను ఆకర్షించింది, ఖగోళ శాస్త్రం మరియు అంతరిక్ష శాస్త్రంపై వారి ఆసక్తిని రేకెత్తించింది,గోపురం ఆకారపు తెరపై ప్రదర్శించబడిన ఈ ప్రదర్శనలో గెలాక్సీలు, నక్షత్రాలు, గ్రహాలు మరియు ఇతర ఖగోళ వస్తువుల అద్భుతమైన దృశ్యాలు విద్యార్థులు విక్షించారు,నిపుణుల గైడ్‌లు విద్యార్థులను బ్లాక్ హెూల్స్, గ్రహాల కదలిక,చంద్రయాన్ జీఎస్ఎల్వి వంటి భారతదేశ అంతరిక్ష కార్యకలాపాల వంటి మనోహరమైన అంశాలను విద్యార్థుల కు క్షుణ్ణంగా వివరించారు, ఇందులో ఉన్న ముఖ్యాంశాలునక్షత్రరాశులు, రాశిచక్ర గుర్తులపై ఇంటరాక్టివ్ సెషన్‌లు సూర్యగ్రహణాలు,చంద్ర దశల 3డి అనుకరణలు భారతదేశ అంతరిక్ష పరిశోధన విజయాలపై అంతర్దృష్టులు గ్రహాంతరవాసుల జీవితం, మార్స్ మిషన్లు, మరిన్నింటి గురించి చాల మంది విద్యార్థులు ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు , అంతరిక్ష రహస్యాలను అన్వేషించడానికి విద్యార్థులు ఉత్సాహంగా వీక్షించారు . సంక్లిష్టమైన భావనలను సరదాగా అందుబాటులోకి తెచ్చినందుకు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసించా రు,ప్లానెటోరియం విద్యార్థుల జ్ఞానాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా అంతరిక్ష పరిశోధన కలలను కూడా ప్రేరేపించింది, ఈ కార్యక్రమం లో మదర్ తెరిసా హైస్కూల్ వెంకటేశ్వర హై స్కూల్ వివిధ తరగతుల విద్యార్థి విద్యార్థులు,ఇరు పాఠశాలల ఉపాధ్యాయ బృందాలు,మదర్ తెరిసా హైస్కూల్ కరస్పాండెంట్ రామలక్ష్మి, హెడ్మాస్టర్ నరసింహారెడ్డి, వెంకటేశ్వర హై స్కూల్ హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం స్వాధీనం పలువురిపై కేసు నమోదు

**సూర్య,లింగంపేట్**



మద్యం తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. గురువారం లింగంపేట్ నుండి అయ్యప్పపల్లి గ్రామానికి మద్యం తరలిస్తున్నరని సమాచారం మేరకు ఫ్లైయింగ్ స్కాడ్ అధికారి కిరణ్ బృందం అక్కడికి వెళ్లి మద్యాన్ని పట్టుకున్నారన్నారు. మద్యం సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని మద్యాన్ని పోలీస్ స్టేషన్ తరలించి మద్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.మద్యం విలువ 18 వేలు ఉంటుందన్నారు.వీటితోపాటు ఐలాపూర్ గ్రామంలోని బిక్కల సురేష్ ఇంట్లో 43 లీటర్ల మద్యం,పాతులోత్ తాండలోని రాత్ల లక్ష్మణ్ ఇంటి



వద్ద 28 లీటర్స్ మద్యం,పట్టు కోవడం జరిగిందన్నారు.వీటి విలువ సుమారు 47 వేల రూపా యలు ఉంటుందన్నారు. ఫ్లయింగ్ అధికారితో పాటు పోలీస్ బృందం ఉన్నారు.

## గజియా నాయక్ తండ (మాచారెడ్డి చౌరస్తా) సర్పంచ్ గా “ రావుల వినోద ప్రభాకర్”

**సూర్య కామారెడ్డి టౌన్**



కజ్జియా నాయక్ తండ మాచారెడ్డి ఎక్స్ రోడ్ అన్నా మాచారెడ్డి చౌరస్తా అన్న ఫేమస్.... ఆ యొక్క మాచారెడ్డి చౌరస్తా (ఎక్స్ రోడ్ ) గద్య నాయక్ తండ గ్రామపంచాయతీ సర్పంచిగా రావుల వినోద-ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రజలందరూ నన్ను కలిసి గెలిపించినందుకు మేము ఎప్పుడు వారి రుణపడి ఉంటామని ప్రజా సేవకు అంకితం అవుతావని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పల్లె పోరులో.....ప్రజాతీర్పు

**సూర్య కామారెడ్డి టౌన్**



రాష్ట్రంలోని మొదటి విడత గ్రామం పంచాయతీ ఎన్నికలలో ప్రజా తీర్పును శిరసా వహించారు., వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి మండలం గురువారం రోజున మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందినటువంటి అభ్యర్థులు ఒకరికి విజయం మరొకరికి పరాజయం ఇది షరా మామూలే ? ఏ పోటీలో అయినా గెలుపు ఒకరిదే ఉంటుంది కానీ ఆశ అందరికీ ఉంటుంది! చివరికి గెలిచేది ఒకరే కాబట్టి గ్రామ ప్రజలు తమకు నచ్చిన నాయకుని ఎన్నుకునే విధానంలో తమ యొక్క ఓటుతో ప్రజాస్వామ్యబద్ధం గా సమాధానం చెప్పడం జరిగింది, గెలుపొందిన వారిలో గర్గుల్ సర్పంచు దివ్య రవితేజ, ఉగ్రవాయి మహేష్ గౌడ్, లింగయ్య పల్లి రాజు, నరసన్నపల్లి రవి తిమ్మప్పల్లి లక్ష్మి , గూడెం యాదగిరి గౌడ్, మరియు రామారెడ్డి మండలానికి చెందినటువంటి గొల్లపల అటికల కిషన్ యాదవ్, సన్న పల్లి దోకి లచ్చయ్య మెజార్టీతో గెలుపొందారు.

## డాక్టర్ ఏ.విశాల్ నూతన పిల్లల మనోవికాస కేంద్రం ప్రారంభించిన పోలీస్ కమిషనర్ IPS సాయి చైతన్య

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ నగరంలోని ఖలీల్వాడి లో డాక్టర్:విశాల్ ఆకుల పిల్లల మనోవి కాస నూతన భవన ప్రారంభోత్సవం ఏర్పాటు చేసినట్లు ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల తెలిపారు.ఈ నూతన భవన కార్యక్రమ ప్రారంభానికై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఐపీఎస్ సాయి చైతన్య హాజరై నూతన భవన ప్రారంభం చేయ డం జరిగింది.ఈ సంద ర్భంగా వీరు మాట్లాడుతూ... ముఖ్యంగా నేటి రోజులలో పిల్లలలో నేటి టెక్నాలజీ యుగంలో అనేక రకాలుగా బుద్ధి మాంద్యం మరియు ఆలోచనా సరళి నడుచుకునే విధానంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి వారి కోర్కై ప్రముఖ పట్టణాలలో ఏర్పాటు చేసేటువంటి ఈ మనోవికాస కేంద్రం ని నిజామాబాద్ లో డాక్టర్ విశాల్ ఆకుల ప్రారంభించడం అభినం దనీ యమని కొనియాడారు. అనంతరం ఐపీఎస్ గారికి ఆస్పత్రి తరపున మెమెంటో శాలువాతో ఘనంగా సన్మానిం చడం జరిగింది .తదాంతరం ఆస్పత్రిలోని వివిధ విభాగాలను డాక్టర్: E.రవీంద్రారెడ్డి, డాక్టర్:టి.జీవన్ రావు, డాక్టర్:వై.శ్రీధర్ రాజు, డాక్టర్: వి.జార్జి రెడ్డి, డాక్టర్:అజ్జ శ్రీనివాస్, డాక్టర్:హరీష్ స్వామి, డాక్టర్:రమేనే శ్వర్,డా.కప్పల రాజేష్ అడ్వకేట్ ఆర్ జగదీశ్వరరావు,ఎం సిద్దయ్య,డాక్టర్:కే రాజేష్,డాక్టర్: పి.బి. కృష్ణమూర్తి, డాక్టర్: కౌలయ్య తదితరులు ప్రారంభించ డం జరిగినది. కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ వైద్యులు,ఇతరాత్ర సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజీరై డాక్టర్:విశాల్ ఆకుల గారికి అభినందనలు తెలపడం జరిగినది. కార్యక్రమంలో వారి సతీమణి డాక్టర్ నాగ పద్మ,వారి కుటుంబ సభ్యులు ఆస్పత్రి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజంపేట గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి దుబ్బానీ శ్రీకాంత్

**సూర్య రాజంపేట**



గత సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన ప్రసుత్త ఎన్నికల్లో మెజార్టీతో గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఆదరించా రు..రాజంపేట: గత సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో రాజంపేట గ్రామ సర్పంచ్ బరిలో 11 అభ్యర్థులలో దుబ్బని శ్రీకాంత్ బిఆర్ఎస్ అభ్యర్థిగా సర్పంచుల పోటీలో ఉండి మెజార్టీతో ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపించారు గత పది సంవ త్సరాల నుండి గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలకు కష్టసుఖాలలో అందుబాటులో ఉండటంతో ప్రజలు భారీ మెజార్టీతో ఓట్లు వేసి సర్పంచ్ గా గెలిపించారాని గ్రామ యువత ఏకతాటిగా ఒకటై గ్రామంలో ప్రచారం విస్తృతంగా నిర్వహించి శ్రీకాంత్ చేసిన పనులు గుర్తు చేసారు గత ఎంపిటిసి ఎన్నికల్లో శ్రీకాంత్ తల్లి సావిత్రి గెలిచి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వైస్ ఎంపీపీ గా ఎన్నికై మండలంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమలు చెయ్యడంతో గురువారం సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపించారాని గ్రామ యువత, శ్రీకాంత్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు ఓట్లు వేసి గెలిపించిన రాజంపేట గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు

## సీనియర్ సిటిజన్ సభ్యులను సన్మానించిన అధ్యక్షులుపున్న

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల సీనియర్ సిటిజన్ కమిటీ ఆధ్వర్యంలో మన సీనియర్ సిటిజన్స్ ఫోరంలో శ్రీపాద్ అసోసియేట్ ప్రొఫెసర్ జన్మదిన సందర్భంగా పున్న రాజేశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి, అధ్యక్షుల వారితో సహా ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి వి నరసింహం, కోశాధికారి జైహింద్ గౌడ్, సంయుక్త, ప్రచార కార్యదర్శిలు ఆంధ్ర బ్యాంక్ విశ్వనాథం, జి రాజారెడ్డి ,రామ్ కిషన్, మోహన్ రెడ్డి ,పురుషోత్తం, రాజేశ్వర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఇతర సభ్యులు, శ్రీపాద కుటుంబ సభ్యులు హాజరై శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించడం జరిగింది. అల్పార విందు ఏర్పాటు చేసినందుకు శ్రీపాద కు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## పార్లమెంటు ఇన్చార్జిని కలిసిన నగర అధ్యక్షుడు

**సూర్య ఇందూర్**



కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా రామ కృష్ణ ఎన్నికైన తర్వాత మొదటిసారిగా నిజామాబాద్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి అయిన బల్మూర్ వెంకట్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది..

## అభ్యర్థుల ఎన్నికల వ్యయం పై అవగాహన కార్యక్రమం

**సూర్య వేల్పూర్**




వేల్పూర్ మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు కు రైతు వేదిక లో ఎన్నికల ఖర్చు అసిస్టెంట్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ఖర్చు పై అవగాహన సదస్సు నిర్వహించారు. కిరణ్ కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థి లక్ష యాభై వేలు ఖర్చు చేయాలి వార్డు సభ్యులు 30,000 ఖర్చు చేయాలని అన్నారు. విధంగా ఖర్చు పెట్టాలని సర్పంచులకు వార్డు నెంబర్లకు స్పష్టంగా వివరించారు..గెలిచిన అభ్యర్థి ఓడిపోయిన అభ్యర్థి అయినా సరే ప్రతి లెక్క ఎంపిడిఓ ఆఫీస్ లో జతపరచాలని లేనిచో తర్వాత ఎలక్షన్లో పోటీ చేయాలనుకుంటే ఖర్చులు ఖర్చులు పెట్టిన ఆఫీసులో జతపరచకుంటే గత ఐదు సంవత్సరాల తర్వాత మీరు పోటీ చేస్తున్న అర్హత ఉండదని ఆయన సూచించారు. ప్రతి లెక్కకు రసీదు జతపరచి ఇవ్వాలని తెలిపారు. ప్రచారం చేయడానికి వాహనం కొరకు తహసీల్దార్ అనుమతి తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లోతహసీల్దార్ శ్రీకాంత్ ఎంపీడీవో బాలకిషన్, ఆర్ ఐ గోపాల్, ఎంపీ ఓ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను నాలుగు గ్రామ పంచాయతీల అంక్సపూర్,హనుమాన్ నగర్ , జాన్కం పేట , కొత్తపల్లి సర్పంచులు,వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా 14 గ్రామపంచాయతీలలోఎన్నికలు జరుగుతున్నాయి. ఈ స్థానాలలో 46 మంది సర్పంచులు బరిలో నిలిచారు. 180 వార్డులకు గాను 67 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 113వార్డులలో 271 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మండలంలో మొత్తం పోలింగ్ స్టేషన్ లు 180. కాగా ఏకగ్రీవాలు అనంతరం 113 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికల నిర్వహి స్తున్నారు. మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య – 37476 పురుషులు – 17139మహిళలు – 20337 ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర






**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలం కామారెడ్డి మండలం వడ్లూర్-ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా,రామారెడ్డి గ్రామ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది, భద్రతా ఏర్పాట్లు పరిశీలన అలసటగా ఉన్న వృద్ధురాలికి ఎస్పీ రాజేష్ చంద్ర వీల్చైర్ అందించి సహాయంచేసి బాసటగా నిలిచారు. ఎన్నికలను శాంతియుత నిర్వహణకు పోలీసుల అప్రమత్తత గా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర వడ్లూర్, ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా, రామారెడ్డి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీగ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత సందర్భంగా, సదాశివనగర్ మండల పరిధిలోని వడ్లూర్%-%ఎల్లారెడ్డి, మర్కల్, సదాశివనగర్, గోకుల్ తండా, రామారెడ్డి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎసీ యం. రాజేష్ చంద్ర ప్రత్యక్షంగా పరిశీలిం చారు.పోలింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు .ఓటు హక్కు వినయోగించుకున్న వృద్ధులతో ముచ్చటించిన జిల్లా ఎస్పీపోలింగ్ బందోబస్త్ పరిశీలనకు వెళ్ళిన ఎస్పీ కి ఒక వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకొని అలసటతో కొద్ది దూరములో కూర్చున్నది. అది గమనించి ఆమె వద్దకు వెళ్ళి మాట్లాడి ఓటు హక్కు వినియోగంపై వారి అనుభవాలను తెలుసుకున్నారు. నడిచే ఓపిక లేకున్నా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్న వృద్దులకు స్వయంగా పలకరించి అభినందనలు తెలియజేశారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని సదాశివనగర్ పోలింగ్ కేంద్రంలో ఓ మండల కేంద్రంలోనివృద్ధురాలు ఓటు వేసిన తర్వాత బయట కింద కూర్చుని ఉన్నది గమనించిన ఎస్పీ వెంటనే ఆమె వద్దకు వెళ్లి కారణంఅడిగారు. ఆమెకు నడవడంలో ఇబ్బంది ఉన్నట్టు తెలిసి, ఎస్పీ స్వయంగా వీల్చైర్ తెప్పించి ఆమెను అందులో కూర్చోబెట్టి సహాయంచేశారు. ఈ ఆప్యాయ సహాయానికి వృద్ధురాలు ఎస్పీ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.రామారెడ్డి మండలంలోనిరామారెడ్డి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తుండగా ఒక తల్లి తన 1 సం. చిన్న పాపను ఎత్తుకుని ఓటు వేయడానికి వస్తున్నది, గమనించిన జిల్లా ఎస్పీ ఆమె దగ్గరకు "అంతా చిన్న పాపను తీసుకుని వచ్చి ఓటు హక్కు వినియోగించడం నిజంగా అభినందనీయం అమ్మ తెలిపుతూ పలకరించారు. జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసులు అందరూకూడా అప్రమత్తంగా పనిచేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తయ్యే వరకు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

## కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ బలపరిచిన అభ్యర్థులు గెలుపు సాధించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో పండుగ వాతావరణం ఏర్పడింది. కామారెడ్డి నియోజకవర్గం లో 75 శాతం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఎన్నికల ఫలి తాలు వెలువడిన వెంటనే కార్యాల యం ఎదుట భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు చేరుకున్నారు. డప్పుల. వాయిద్యాల మధ్య సంబురాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఊపుతూ "కాంగ్రెస్ జిందా బాద్", "షబ్బీర్ అలీ నాయ కత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశా రు. రాష్ట్ర యువజన నాయకుడు మహమ్మద్ ఇలియాస్ గారు మాట్లా డుతూ,షబ్బీర్ అలీ నాయకత్వం లో క్రమశిక్షణతో కూడిన కార్యకర్తల ప్రచారం, స్థానిక సమస్యలను పరిష్కరి స్తున్న ధోరణి పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకమైందని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్పై మరోసారి నమ్మకం ఉంచడం ప్రజా పాలన తో తమకు మరిం త బాధ్యతను ఇచ్చిందనిఅన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు పంచుకుని విజయోత్సా హాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో పార్టీ మరింత బలపడే దిశగా ఇది మంచి సంకేతమని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల లో గెలుపొందిన వార్డు సభ్యులు తోపాటు సర్పంచులు ఇతర జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు యువజన కాంగ్రెస్ కమిటీ ఎన్ ఎస్ యు ఐ విభాగా ల అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 90 ఏళ్ల వృద్ధురాలి ఆశీర్వాదాలు తీసుకున్న మాజీ జెడ్పిటిసి

**సూర్య, నాగిరెడ్డి పేట్**



మండలం జలాల్పూర్ గ్రామానికి చెందిన 90 ఏళ్ల వృద్ధురాలు హైమావతి తొమ్మిదోసారి కాశీ విశ్వనాథ స్వామివారిని దర్శించుకుని తిరిగి స్వగ్రామా నికి క్షేమంగా చేరుకున్న సందర్భంగా గురువారం మాజీ జెడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థానిక మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హైమా వతిని శాలువాతో సత్కరించి, సన్మానించారు. ఆమె ఆశీర్వాదం స్వీకరించా రు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ నరసింహరావు, టీచర్ మాధురి, గురు స్వామి శ్రీనివాస్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళి తప్పక పాటించాలి

**- ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిలో ఎస్ఐ బొజ్జ మహేష్ కళ్యాణి, తిమ్మారెడ్డి, అన్నాసాగర్ గ్రామ ఓటర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఎస్సై బొజ్జ మహేష్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఎంసీసీ నిబంధనలను కచ్చిత ంగా పాటించి, గ్రామంలో ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటింగ్ జరిగేందుకు సహకరించాలని ప్రజలను కోరారు. వ్యక్తిగత దూషణలు, ఇతర వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినా, లేదా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసిన, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 12వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని స్పష్టంగా తెలియ జేశారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాలలో సెల్ఫోన్లకు అనుమతి ఉండదని ప్రజలకు తెలిపారు.పోలింగ్ కేంద్రం చుట్టూ ఉన్న 200 మీటర్ల పరిధిలో నివసించే వారు ఇతర వ్యక్తులు తమ ఇళ్ల వద్ద గుమికూడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.ఇలా పౌరుల సహకారంతో ఎన్నికలు శాంతియుతంగా జరగాలని అన్నారు ఈ కార్య క్రమం లో ఏ ఎస్ ఐ దేవ గౌడ్ ,పోలీసులు రాజేశ్వర్,సంజీవ్ లు వున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపించండి

**- అభివృద్ధికీ పార్టీ అండ**

**- ఆకుల లలిత,తాహెర్ బిన్ హందాన్**

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సాయినేని వెంకటేశ్వర్ రావును గెలిపించాలని గురువారం కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆకుల లలిత,ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిని గ్రామస్తులు గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విండో మాజీ ఛైర్మెన్ రమణ రావు,మాజీ సర్పంచ్ రాజు,ఆరిఫ్,అరుణ్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### భారీ మెజారిటీతో గెలుపొందిన మల్లు పేట

## సర్పంచ్ రమ! ప్రత్యర్థికి దక్కని డిపాజిట్!!

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలం మల్లుపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆకారం రమా 280 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. గ్రామంలో 345 ఓట్లు పోలుకాగా ఆకారం రమాకు 310 ఓట్లు వచ్చాయి. టి టిఆర్ఎస్ పార్టీకి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పొన్న సరితకు 31 మాత్రమే రావడం జరిగిందని ఎన్నికల అధికారి ప్రకటించారు. నోట కింద ఐదు ఓట్లు పోలయ్యాయి. భారీ మెజారిటీతో నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఆకారం రమా మహేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## రామడుగు మండల సర్పంచులు వీరే..

**సూర్య రామడుగు 02**

1.చిప్పకుర్తి గాదే మధుకర్రెడ్డి స్వతంత్ర ఓసీ
2.దత్తోజిపేట్ గంట్ల అంజలి రవీందర్ రెడ్డి బీఆర్ఎస్ ఓసీ
3. దేశరాజ్ పల్లి ఎల్కపల్లి దేవమ్మ- లచ్చయ్య కాంగ్రెస్ బీసీ కురుమ
4. గోలిరామయ్య పల్లి నునుగొండ అంజలి - నరేష్ స్వతంత్ర మున్నూరుకాపు
5.గోపాల్రావుపేట్
6.గుండి గుమ్మడి మల్లేశం
7.కిష్టాపూర్ వేల్పుల మల్లేశం కాంగ్రెస్ ఎస్సీ
8. కొక్కెరకుంట జాడి శారద
9. కొరటపల్లి మేకల మహేశ్వరి బీజేపీ బీసీ యాదవ్
10. లక్ష్మీపూర్ దేవ అనంతరెడ్డి కాంగ్రెస్ రెడ్డి
11.మోతె బత్తిని భవాని ప్రవీణ్ బీఆర్ఎస్ బీసీ గౌడ్
12.పందికుంటపల్లి దయ్యాల లత బీజేపీ బీసీ కురుమ
13. రామడుగు
14. రాంచంద్రాపూర్ కడారి రాజేశం కాంగ్రెస్ బీసీ కురుమ
15.రంగశాయిపల్లి గుడ్ల శేఖర్ బీఆర్ఎస్ బీసీ కురుమ
16.రుద్రారం భీమ యశోద కాంగ్రెస్ ఎస్సీ
17.షానగర్ గునుకొండ శైలజ బీఆర్ఎస్ ఎస్సీ
18.శ్రీరాములపలి ఒంటెల సుగుణారెడ్డి బీఆర్ఎస్ రెడ్డి (ఏకగ్రీవం)
19.తిర్మలాపూర్ మోడీ రవీందర్ బీజేపీ బీసీ మున్నూరుకాపు
20.వన్నారం గుంట ఓదెలు అలియాస్ ఓంప్రకాష్
21.వెదిర శనిగరపు అంజనీకుమార్ కాంగ్రెస్ ఎస్సీ
22. వెలిచాల
23. వెంకట్రావుపల్లి కత్తి సమత స్వతంత్ర బీసీ గౌడ్ లు

సర్పంచులుగా ఎన్నికయ్యారు. ఇందులో గోపాలరావు పేట వెలిచాల రామడుగు గ్రామాల కౌంటింగ్ రాత్రి 10 గంటలవరకు వెలువడలేదు.

## ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న నమ్మకం

**- లాప్రోస్కోపీతో క్లిష్టమైన సర్జరీలు పూర్తి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదవాడికి చివరి ఆశ్రయం కాదు, ఉత్తమ వైద్యం లభించే కేంద్రం అని నిరూపిస్తున్నారు పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఉన్న అపనమ్మకాన్ని చెరిపివేస్తున్నారు. ఒకప్పుడు పెద్ద కోతలతో గంటల తరబడి జరిగే అత్యంత క్లిష్టమైన సర్జరీలు ఇప్పుడు అత్యాధునిక లాప్రోస్కోపీ పద్ధతుల ద్వారా జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. తురకల మద్దికుంట గ్రామానికి చెందిన మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రికి రాగ పరీక్షించిన డాక్టర్ సాయి ప్రసాద్ అపెండిక్స్ అని తేల్చి గురువారం లాప్రోస్కోపీ ద్వారా సర్జరీని విజయవంతం చేశారు. కూనారం గ్రామానికి చెందిన యువకుడు తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా పరీక్షించిన వైద్యులు గ్లాడ్ బ్లాడర్ లో రాళ్లు ఉన్నాయని గుర్తించి లాప్రోస్కోపీ ద్వారా ఆ రాళ్లను తొలగించారు. లాప్రోస్కోపిక్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వైద్యరంగంలో ఒక మైలురాయి అని ఇది రోగికి తక్కువ ఒత్తిడిని కలిగించి, మెరుగైన జీవితాన్ని అందిస్తోందనీ ఎన్నో రకాల సర్జరీలను లాప్రోస్కోపీ ద్వారా పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా పూర్తి చేస్తున్నారని ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కోరారు.అనంతరం సర్జరీలను విజయవంతం చేసిన డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రామం, డాక్టర్ స్వాతి, రేడియాలజీ వైద్యులు డాక్టర్ సుప్రియ, డాక్టర్ సంధ్యారాణి లను సూపరిం టెండెంట్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినం దించారు.